# పెరు, క్యూబా మరియు యుకె లలో మాననీయ ఉప రాష్ట్రపతి పర్యటన (అక్టోబర్ 25- నవంబర్ 2, 2013)

అక్టోబర్ 24,2013

అక్టోబర్ 25 నుండి 2 నవంబర్ 2013 లలో మాననీయ ఉప రాష్ట్రపతి శ్రీ హమీద్ అన్సారీ పెరు, క్యూబా మరియు యుకె లలో అధికారిక పర్యటన చేయనున్నారు. పెరు మరియు క్యూబా లకు ఉప రాష్ట్రపతి స్థాయి లో ఇది మొట్ట మొదటి పర్యటన. ఆయనతో పాటు మానవ వికాస శాఖ సహాయ మంత్రి, శ్రీ జితిన్ ప్రసాద, నలుగురు పార్లమెంట్ సభ్యులు, సీనియర్ అధికారులు మరియు మీడియా వెళ్తున్నారు.

పెరు లో ఉప రాష్ట్రపతి 26-29 అక్టోబర్ 2013 మధ్య వుంటారు. ఈ పర్యటనలో ఆయన పెరు ఫస్ట్ ఉప రాష్ట్రపతి, మిస్ మరినోల్ ఎస్పినోజ క్రూజ్ తో విస్తృతమైన చర్చలు జరుపుతారు మరియు విదేశీ మంత్రి ఇంకా విదేశీ వాణిజ్య మరియు టూరిజం మంత్రిని కలుస్తారు. ఆయన పెరు రాష్ట్రపతి శ్రీ ఒల్లంత హుమల ను వెళ్ళి కలుస్తారు. భారత్ మరియు పెరు ల మధ్య దౌత్య సంబంధాల స్థాపన యొక్క 50 వ వార్షికోత్సవం వేడుకల జరిగే సమయము లో ఉప రాష్ట్రపతి పర్యటన జరుగుతున్నది. ఈ చారిత్రాత్మక ఘటన కు స్మరణ గా ఆయన లిమా లో భారతీయ సంస్కృతిక ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. తరచు అన్నీ స్థాయిలలో జరిగే పరస్పర పర్యటనలతో మరియు ఆర్థిక ప్రయోజలనాలతో ముడిపడిన స్నేహపూర్వక సంబంధాలు భారత్ మరియు పెరు మధ్య వున్నవి. భారత్ మరియు పెరు ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం యూఎస్ డాలర్ 1.68 బిలియన్లుగా వున్నది మరియు పరస్పరం సమానముగా వుంది.

క్యూబా లో ఉప రాష్ట్రపతి క్యూబా ఫస్ట్ ఉప రాష్ట్రపతి, శ్రీ మిగుఎల్ దియాజ్-కనెల్ బెర్ముడెజ్ తో సమగ్ర ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆయన క్యూబా రాష్ట్రపతి, శ్రీ రౌల్ క్యాస్ట్రో ను 30 అక్టోబర్ 2013 న కలుస్తారు. ఈ పర్యటనలో ఆయన హవానా లో భారతీయ సంస్కృతిక

ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. నామ్ స్థాపక సభ్యులు గా క్యూబా మరియు ఇండియా చరిత్రాత్మక మరియు స్నేహ పూర్వక సంబంధాలు కలిగి వున్నవి. అన్నీ బహుపాక్షిక వేదికలలో పరస్పర ఆసక్తి కలిగిన విషయాలపై రెండు దేశాలు సంప్రదించుకుంటున్నాయి. రెండు దేశాల సంబంధాలు కూడా ఎనర్జి, బయో-టెక్నాలజి మరియు క్రీడలలో క్రియాశీలమైన సహకారముతో ముడిపడివున్నవి. కుబన్ ఈఈజెడ్ లో ఓవిఎల్ గట్టి ఉనికి కలిగివున్నది.

తన పర్యటనలో చివరి భాగంగా, మాననీయ ఉప రాష్ట్రపతి ఆక్స్ఫర్డ్ సెంటర్ ఫర్ ఇస్లామిక్ స్టడీస్ లో "గుర్తింపు మరియు పౌరసత్వం" అనే విషయం మీద 1 నవంబర్ 2013 న ప్రసంగించెందుకు యునైటెడ్ కింగ్డం ను సందర్శిస్తారు.

న్యూ ఢిల్లీ
24 అక్టోబర్, 2013